ప్రజాశక్తి

ఆదివారం 5 మే 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విజయవాడ ఐజిఎంసి స్టేడియంలో పోలింగ్

పోస్టల్ బ్యాలెట్ ప్రారంభం

- బందరు సెంటర్లో పోలింగ్‌పై సమన్వయ లోపం
- ఉద్యోగుల నిరసన
- పిబి సిద్ధార్థలో 2.30 గంటలు ఆలస్యంగా ప్రారంభం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ

కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో శనివారం పోస్టల్ బ్యాలెట్ ప్రారంభమైంది. తొలిరోజున కృష్ణాజిల్లా బందరు ఫెసిలిటేషన్ సెంటర్లో జరగాల్సిన పోలింగ్‌పై సమన్వయ లోపం నెలకొంది. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు వచ్చిన ఉద్యోగులకు తేదీ మారిందని తెలియడంతో అవాక్కయ్యారు. అక్కడే నిరసనకు దిగారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా పిబి సిద్ధార్థ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ 2.30 గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో రాత్రి 8.30 గంటల వరకూ పోలిసంగ్ సాగింది. కష్ణాజిల్లాలో తొలి రోజున 90.16 శాతం పోస్టల్ బ్యాలెట్లు పోలయ్యాయి. జిల్లాలో మొత్తం 3,728 మంది పిఒ, ఎపిఒ, మైక్రో అబ్జర్వర్లకుగాను శనివారం సాయంత్రం 5 గంటల వరకు అందిన సమాచారం మేరకు 3361 మంది తమ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రధాన కేంద్రాల్లో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. తొలి రోజు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లకు అవకాశం ఇచ్చారు. అవనిగడ్డలో 843, గన్నవరంలో 299 మందికిగాను నూరు శాతం పోస్టల్ బ్యాలెట్ పడ్డాయి. గుడివాడలో 524 మందికి 490, పెడనలో 272 మందికి 212, మచిలీపట్నంలో 980 మందికి 783, పామర్రులో 267 మందికి 246, పెనమలూరులో 543 మందికిగాను 488 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఆదివారం ఒపిఒలకు, సోమవారం పోలీస్ సిబ్బంది, అత్యవసర సర్వీసుల్లో పని చేస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించనున్నారు. అలాగే ఇతర జిల్లాల్లో ఓటు హక్కు కలిగి ఉండి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగుల సౌకర్యార్థం మచిలీపట్నం చిలకలపూడి పాండురంగ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో సోమవారం పోస్టల్ (మిగతా 2లో)

వైసిపి, టిడిపి పాలనలో

విజయవాడ పట్ల నిర్లక్ష్యం

- మీట్ ది ప్రెస్‌లో సిపిఎం సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావు
- భూకబ్జా, పార్టీ ఫిరాయింపుదారులను ఓడించాలని పిలుపు
- 'విజయవాడ మార్పు కోసం' ముందడుగు వేసే సిపిఎంను గెలిపించాలని విజ్ఞప్తి

ప్రస్తుత వైసిపి, గత టిడిపి పాలనలో దశాబ్ద కాలంగా విజయవాడ నగరం పూర్తి నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురైందని ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్.బాబూరావు అన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. చదువుకున్న యువతీ యువకలకు, నిరుద్యోగులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. ప్లైఓవర్లు, బ్రిడ్జిలు, ఆర్‌యుబిలు తదితర మౌలిక సదుపాయాల కల్పనలో కూడా వైసిపి, టిడిపి ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. నగరలోని ప్రధార రంగాలు సంక్షోభంలో కూరుకుపోయాయన్నారు. భూకబ్జాదారులను, పార్టీ ఫిరాయింపుదారులను ఓడించాలని పిలుపునిచ్చారు. 'విజయవాడ మార్పు కోసం' ముందడుగు వేసే తనను సుత్తి కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, తద్వారా అన్ని విధాలుగా నగరాన్ని అభివృద్ధి పరచుకోవడానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

... పూర్తి వార్త మధ్యపేజీలో

8న గన్నవరంలో ఏచూరి బహిరంగ సభ

- బ్రోచర్‌ను ఆవిష్కరించిన నేతలు

ప్రజాశక్తి - గన్నవరం

ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మచిలీపట్నం ఎంపి అభ్యర్థి గొల్లు కృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 8వ తేదీ సాయంత్రం 4 గంటలకు గన్నవరంలోని పాత అప్సర థియేటర్ స్థలంలో బహిరంగ సభ జరుగుతుందని నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీ తెలిపింది. ఈ సభలో ప్రధాన ఉపన్యాసకులుగా సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి, ఉపన్యాసకులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, వై.వెంకటేశ్వరరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, ఎపిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, సిపిఎం రాష్ట్ర నాయకులు కాట్రగడ్డ స్వరూపరాణి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వింతా సంజీవరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి టి.తాతయ్య, సిపిఐ గన్నవరం సమితి కార్యదర్శి పి.వాసుదేవరావు తదితరులు పాల్గొంటారని తెలిపింది. ఇండియా వేదిక శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కమిటీ కోరింది.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

బ్రోచర్ ఆవిష్కరణ

ఈ బహిరంగ సభ బ్రోచర్‌ను శనివారం ఆవిష్కరించారు. సిపిఎం జిల్లా (మిగతా 2లో)

పేటలో వర్షం

ప్రజలకు ఉపశమనం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో శనివారం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి వర్షం కురిసింది. దీంతో ప్రజలకు కొంత ఉపశమనం కలిగినట్లు ఉంది. గత కొద్ది రోజులుగా 45 డిగ్రీల ఉష్ణోగ్రతతో వృద్ధులు, పిల్లలు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంట్లో ఉండలేక, బయటకు రాలేక అల్లాడిపోతున్నారు. ఉదయం 7 గంటల నుండే ఎండ తీవ్రత ఉంటోంది. దీంతో రోడ్లు నిర్మానుష్యంగా ఉంటున్నాయి. మరోపక్క కరెంటు కోతలు శాపంగా మారాయి. ఈ నేపథ్యంలో ఆకస్మికంగా కురిసిన వర్షం ఆ ప్రాంత ప్రజలకు కొంత ఉపశమనం కలిగించింది.

గన్నవరంతో సుందరయ్యకు ఎంతో అనుబంధం



కథనం మధ్య పేజీలో

పవన్‌కల్యాణ్ రోడ్ షో

ప్రజాశక్తి-గుడివాడ: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ శనివారం కృష్ణాజిల్లా గుడివాడలో రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్ షో సందర్భంగా స్థానిక నెహ్రూచౌక్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. ఈ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ దుర్భాషలాడే వైసిపి నేతలకు బుద్ధి చేప్పే సమయం ఆసన్నమైందన్నారు. గుడివాడలో కొడాలి నాని ఓటమి తర్వాత సంబరాలు చేసుకుందామన్నారు. రోడ్లపై ఉన్న గోతుల గురించి అడిగితే దుర్భాషలాడడం వైసిపి ఎంఎల్‌ఎలకు సర్వసాధారణం అయిపోయిందన్నారు. వైసిపి ఓటమి ఖాయమని, కూటమి గెలుపు తథ్యమని అన్నారు. తాము ఎంత మేజారిటీతో గెలుస్తామనేదే ఎన్నికల్లో తేలుతుందన్నారు. 2019లో ఓటు వేస్తే మద్యం తీసివేస్తామని వైసిపి నేతలు చెప్పి మాట తప్పారని అన్నారు. సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. వైసిపి ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో 7 వేల పైచిలుకు ఎయిడెడ్ విద్యా సంస్థలు మూతపడ్డాయన్నారు. 30వేల మంది మహిళలు కనిపించకుండా పోయారన్నారు. 60వేల చిన్న పిల్లలు చనిపోయారన్నారు. ప్రభుత్వం కాల్వల్లో పూడిక తీయకపోవడం వల్ల పంటలకు సాగునీరు అందని పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు క్రాపు హాలిడే ప్రకటించేలా ఉన్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే పరిశ్రమలను తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఆక్వారంగానికి పెద్ద పీటవేస్తామన్నారు. ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీకి పేరును మార్పు చేసి వైఎస్ఆర్ అని పెట్టడం సరికాదన్నారు. వైసిపికి ఓటు వేస్తే మీ ఆస్తులు పోతాయన్నారు. ఆక్వా రంగానికి విద్యుత్ సబ్సిడీ ఇస్తామన్నారు. మోటూరు గ్రామంలో రాత్రి (మిగతా 2లో)

గుడివాడలో రోడ్ షో నిర్వహిస్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి

పోస్టల్ బ్యాలెట్ ప్రారంభం

బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించారు.

బందరులో సెంటర్ ఏర్పాటుపై నిర్లక్ష్యం

పోలింగ్ తేదీ మార్పుపై నిరసన

బందరు పాండురంగ హైస్కూల్ వద్ద ఏర్పాటు చేయాల్సిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌పై అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారు. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఫెసిలిటేషన్ సెంటర్ తెరవకపోడంతో ఈ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవడానికి వచ్చిన అధికారులు నిరసన తెలిపారు. శనివారం ఈ హైస్కూల్‌లో పోస్టల్ ఓట్లు వినియోగించుకునేందుకు జిల్లా నలుమూలల వందలాది మంది ఉద్యోగులు వచ్చారు. అయితే ఈ సెంటర్‌ను తెరవకపోవడంతో నోడల్ అధికారిని ఫోన్లో సంప్రదించారు. దీంతో ఆ అధికారి 'పోలింగ్ తేదీ ఈనెల 6కు మారిందని చెప్పడంతోపాటు మిమ్మల్ని ఎవరు రమ్మన్నారంటూ ప్రశ్నించారు. దీంతో ఉద్యోగులు అవాక్కయ్యారు. తేదీ మార్పు సమాచారం తమకు అందలేదని, లేకుంటే సుదూర ప్రాంతాల నుంచి తాము ఇక్కడికి ఎందుకు వస్తామని ఉద్యోగులు వాపోయారు. చివరకు చేసేది లేక వెనుదిరిగారు.

పిబి సిద్ధార్థలో ఆలస్యంగా ప్రారంభం

ఎన్‌టిఆర్ జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో కేంద్రీకత ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారు. అయితే పిబి సిద్ధార్థ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. ఇక్కడ కొంత గందరగోళం, అయోమయం చోటుచేసుకుంది. ఉదయం 9 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాల్సి ఉండగా, 11.30 గంటల తర్వాత ప్రారంభమైంది. దీంతోపాటు రాత్రి 8.30 గంటల వరకు కూడా పోలింగ్ ప్రక్రియ నడిచినట్లు తెలిసింది. ఏజెంట్లకు భోజనం సదుపాయం అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లాలో సుమారు 23 వేలకుపైగా పోస్టల్ బ్యాలెట్లు ఉన్నాయి. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోనే అత్యధికంగా 2,400 ఉన్నాయి. ఐజిఎంసి స్టేడియంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.డిల్లీరావు పరిశీలించారు. 23 వేల మందికి పైగా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

8న గన్నవరంలో ఏచూరి బహిరంగ సభ

కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు, పార్టీ గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో పవన్‌కల్యాణ్ రోడ్ షో

సమయంలో మట్టి దోచుకుంటున్నారని అన్నారు. వల్లభనేని బాలశౌరిని, వెనిగండ్ల రామును గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ, మాజీ ఎంఎల్‌ఎ రావి వెంకటేశ్వరరావు, యలవర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రధాని పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - గన్నవరం, విజయవాడ : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 8వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ విజయవాడ జరిగే రోడ్ షోలో పాల్గొననున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎస్‌పి అద్నాన్ నయీమ్ అస్మి శనివారం గన్నవరం విమానాశ్రయంలో భద్రతా ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. గన్నవరంలో సామాజిక ఆరోగ్య కేంద్రం, పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రిని పరిశీలించారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, విజయవాడ నగర పోలీస్ కమిషనర్ పిహెచ్‌డి.రామకష్ణ బందరు రోడ్డు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపుపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు కె.శ్రీనివాసరావు, అధిరాజ్ సింగ్ రాణా, కె.చక్రవర్తి, ఎడిసిపిలు టి.కనకరాజు, డి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ANNECURE 47

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

1. Name and address of candidate: **CHIGURUPATI BABU RAO, S/o.Bala Nageswara Rao, R/o.D.No.77-16-8A, Municipal School Road, Santi Nagar, Prakash Nagar, Vijayawada Urban-520015.**

Name of political party: **Communist Party of India (Marxist)**

Name of Election : **Andhra Pradesh State Legislative Assembly**

*Name of Constituency: **80-Vijayawada Central.**

I, **CHIGURUPATI BABU RAO** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No.	Name of Court	Case No. and dated	Status of cases	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	III Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.14/2024	Investigation Pending	Sections 120B, 143, 153, 290, 506 r/w 149 IPC. Section7(1) of Criminal Law Amendment Act. Section 32 of Police Act. Participated in Anganwadi Agitation
2.	Principal Junior Civil Judge cum Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.85/2024	Summons	Sections 143, 188, 341, 290 r/w 149 of IPC. Section 30 of Police Act Staged Dharna
3.	III Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.5458/2023	Summons	Sections 341, 143, 188, 290 r/w 149 of IPC. Section 32 of Police Act. Staged Dharna
4.	I Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada.	Crime No.234/2023	Investigation	Section 151 of CrPC Preventive Arrest
5.	II Metropolitan Magistrate's Court, Vijayawada.	Crime No.224/2023	Investigation	Section 151 of CrPC Preventive Arrest
6.	III Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.5714/2023	Summons	Sections 143, 149, 188, 290 & 341 of IPC. Section 30 of Police Act. Staged Dharna
7.	Principal Junior Civil Judge cum Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.90/2024	Summons	Sections 341, 188, 290, 143 r/w 149 of IPC. Section 32 of AP Police Act. Staged Dharna
8.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.26/2023	Summons	Sections 143, 341, 283, 290, 188 r/w 149, 384 r/w 511 of IPC. Section 7(1) of Criminal Law Amendment Act. Staged Dharna, caused public nuisance and attempted to commit extortion
9.	Principal Junior Civil Judge cum Metropolitan Magistrate's Court, Vijayawada.	Crime No.323/2022	Investigation	Section 151 of CrPC Preventive Arrest
10.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.90/2024	Summons	Sections 143, 149, 290 & 341 of IPC. Staged Dharna demanding to take stringent action against the accused who committed rape against mentally disabled girl.
11.	II Additional Metropolitan Magistrate's Court, Vijayawada.	Crime No.577/2021	Investigation	Section 151 of CrPC Preventive Arrest
12.	Chief Metropolitan Magistrate's Court, Vijayawada.	Crime No.487/2021	Investigation	Section 151 of CrPC Preventive Arrest
13.	III Additional Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.885/2022	Summons	Sections 188, 269, 143 r/w 34 of IPC. Section 32 of Police Act. Staged Dharna demanding to solve Municipal Workers problems.
14.	Additional Junior Civil Judge's Court, Mangalagiri.	C.C.No.497/2021	Summons	Sections 353, 341, 143, 109 r/w 149 of IPC. Staged Dharna demanding to pay salary arrears to Panchayat Sanitation Workers of Amaravathi.
15.	I Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.298/2020	Investigation	Section 151 of CrPC Preventive Arrest
16.	II Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada.	C.C.No.5050/2019	Summons	Sections 341, 506, 186 r/w 34 of IPC. Staged Dharna demanding to pay salary arrears to the VMC Workers.
17	I Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.63/2018	Investigation	Section 151 of CrPC Preventive Arrest
18.	III Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.646/2017	Investigation	Section 151 of CrPC Preventive Arrest
19.	III Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.370/2027	Investigation	Section 151 of CrPC Preventive Arrest
20.	Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.536/2016	Investigation	Section 151 of CrPC Preventive Arrest
21.	III Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.108/2016	Investigation	Section 151 of CrPC Preventive Arrest
22.	II Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.978/2014	Investigation	Section 151 of CrPC Preventive Arrest
23.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.935/2013	Investigation	Section 151 of CrPC Preventive Arrest
24.	I Additional Chief Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.331/2013	Investigation	Section 151 of CrPC Preventive Arrest
25.	I Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.127/2013	Investigation	Section 151 of CrPC Preventive Arrest
26.	II Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.768/2012	Investigation	Section 151 of CrPC Preventive Arrest
27.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.599/2012	Investigation	Section 151 of CrPC Preventive Arrest
28.	I Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.372/2012	Investigation	Section 151 of CrPC Preventive Arrest
29.	III Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.274/2012	Investigation	Section 151 of CrPC Preventive Arrest
30.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.875/2011	Investigation	Section 151 of CrPC Preventive Arrest
31.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.847/2011	Investigation	Section 151 of CrPC Preventive Arrest
32.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.100/2011	Investigation	Section 151 of CrPC Preventive Arrest
33.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.36/2011	Investigation	Section 151 of CrPC Preventive Arrest
34.	II Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.632/2010	Investigation	Section 151 of CrPC Preventive Arrest
35.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.41/2010	Investigation	Section 151 of CrPC Preventive Arrest
36.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.489/2008	Investigation	Section 151 of CrPC Preventive Arrest
37.	VI Additional Metropolitan Magistrate's Court, Vijayawada	Crime No.182/2002	Investigation	Section 151 of CrPC Preventive Arrest

Sl. No.	Name of Court & date(s) of order (s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
	NA		

పోస్టల్ బ్యాలెట్‌లను సద్వినియోగం చేసుకోవాలి

● పలుచోట్ల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సాధారణ ఎన్నికలు సందర్భంగా ఎన్నికల సంఘం కల్పించిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉద్యోగులకు సూచించారు. 75-మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి స్థానిక నోబుల్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను శనివారం కలెక్టర్ సందర్శించారు. పోస్టల్ ఓటింగ్ కోసం అధికారులు చేసిన ఏర్పాట్లు పరిశీలించారు. పార్లమెంటు, అసెంబ్లీలకు వేరువేరుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేయాలని, సంబంధిత ఫారాలు, బ్యాలెట్లు ఉంచే కవర్లపై బ్యాలెట్ నెంబర్లు కరెక్ట్ గా వేయాలని, పోలైన ఓట్లు ఇన్ వ్యాలీడ్ కాకుండా ఉద్యోగులకు జాగ్రత్తలు తెలపాలని కలెక్టర్ సూచించగా ఈ మేరకు ఉద్యోగులకు సంక్షిప్త సందేశాలు పంపినట్లు ఆర్వో తెలిపారు. 5వ తేదీ ఓపిఓలకు, 6వ తేదీ పోలీస్ సిబ్బంది, ఎసెన్షియల్ సర్వీసెస్, డ్రైవర్లు వీడియో గ్రాఫర్లు తదితరులకు అన్ని అసెంబ్లీ హెడ్ క్వార్టర్స్ లో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓటు కలిగి ఉన్నవారు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు 6వ తేదీ జిల్లా కేంద్రం మచిలీపట్నంలో పాండురంగ మున్సిపల్ హైస్కూల్లో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. వాణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** 71-గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి గన్నవరంలో జడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను కలెక్టర్ సందర్శించారు. పోస్టల్ ఓటింగ్ కోసం అధికారులు చేసిన ఏర్పాట్లు పరిశీలించారు. గన్నవరం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ పార్లమెంటు, అసెంబ్లీలకు వేరువేరుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజకీయ ప్రతినిధులు కలెక్టర్‌ను కలిసి తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. **ప్రజాశక్తి-పెడన :** 74-పెడన అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నందమూరు శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను శనివారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సందర్శించారు. పోస్టల్ ఓటింగ్ కోసం అధికారులు చేసిన ఏర్పాట్లు పరిశీలించారు. పెడన సహాయ రిటర్నింగ్ అధికారి, తాసిల్దార్ రావి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి స్థానిక వికెఆర్ విఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను శనివారం కలెక్టర్ డికె బాలాజీ పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ పి.పద్మావతి, సహాయ రిటర్నింగ్ అధికారి, తాసిల్దార్ రామాంజ నేయులు, తదితరులు పాల్గొన్నారు.

పెడనలో ఉద్యోగులకు సూచనలిస్తున్న కలెక్టర్

ఇంటి నుంచే ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ సేవలు

● జిల్లా ఉపాధి కల్పన అధికారి విక్టర్‌బాబు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ సేవలను మరింత సులభతరం చేసిందని జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు తెలిపారు. గతంలో లాగా కార్యాలయానికి వచ్చి క్యూ లైన్ లో నిలబడి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, ఆన్లైన్ నమోదు ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చు అని ఆయన తెలిపారు. పదోవ తరగతి, ఇంటర్ ఇతర ఉన్నత విద్యను అభ్యసించిన నిరుద్యోగ యువత తమ ఇంటి వద్ద నుండే ఫోన్ నుండి మెయిల్ ద్వారా ఆధార్ కార్డును ఉపయోగించి http://employment. ap.gov.in వెబ్సైట్ లో లాగిన్ అయ్యి సులభంగా రిజిస్ట్రేషన్ పూర్తి చేయొచ్చు అని అన్నారు. అదే విధంగా ఈ వెబ్ సైట్ ద్వారా రిజిస్టర్ అయిన 48 గంటల్లోపు ఎంప్లాయిమెంట్ కార్డు జెనరేట్ అవుతుందని, అంతేగాక జిల్లాలో జరిగే జాబ్ మేళాలు ఏ ప్రాం తాల్లో జరుగుతాయో... ఎన్ని కంపెనీలు పాల్గొననున్నాయి వంటి సమాచారం కూడా తెలుసుకోవచ్చు అని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విక్టర్ బాబు విజ్ఞప్తి చేశారు.

సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రాభివృద్ధి : యార్లగడ్డ

ప్రజాశక్తి-ఉంగుటూరు : రాష్ట్ర అభివద్ధికి సూపర్ సిక్స్ పథకాలు అమలు ద్వారా సాధ్యం అవుతుందని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారము మండలంలోని ఆత్కూరు పద్దావుటపల్లి గ్రామాలలో మహిళల హారతులతో, యువకుల బైక్ ర్యాలీలతో యార్లగడ్డ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివద్ధి జరగాలన్నా, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నా, మహిళలకు ఆర్థిక బరోసా రక్షణ కల్పించాలన్నా తెలుగు దేశంపార్టీ అదికారం లోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరుమళ్ళ వెంకటకష్ణారెడ్డి, మండల పార్టీ కార్యదర్శి ఆళ్ళ అనూక్, మండల పార్టీ మహిళా నాయకురాలు మండవ రమ్యకష్ణ పాల్గొన్నారు.

పేరు మార్పు

Chekurti Bhaskararao s/o satyanarayana. ఈ పేరును CHEKURTHI Bhaskara Rao గా చదువుకోగలరు. D.NO. 3-21, మెయిన్‌రోడ్డు, ఆత్కూరు, ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా - 521286.
సెల్ : 8919581331

ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రజాస్వామ్యంలో ఓటును మించిన బలమైన ఆయుధం లేదని, ఓటు అనే హక్కును నిర్లక్ష్యం చేస్తే ప్రజాస్వామ్యంలో అన్ని హక్కులూ కోల్పోతామని ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవటానికి కొంత సమయం కేటాయించుకొని పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓట్ల పండుగలో పాల్గొని తప్పని సరిగా ఓటు వేసి, ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జనసేనలో చేరిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైసిపి ప్రముఖులు, కోడూరు కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు బుద్ధినేని చందర్రావు వైసీపీని వీడి జనసేనలో చేరారు. శనివారం ఆయన అవనిగడ్డ జనసేన పార్టీ అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుద్ధ ప్రసాద్ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మట్టి వెంకటేశ్వరరావు, ఆర్టీసీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్, సిద్దినేని అశోక్ నాయుడు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకట్రావు నియామకం

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణాజిల్లా వైసిపి న్యాయవిభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గన్నవరం సీనియర్ న్యాయవాది తాళపర్తి వెంకట్రావు నియమిస్తున్నట్లు వైసిపి పార్టీ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా పార్టీని మరింత పటిష్ట పరిచేందుకు సామాజిక న్యాయం పాటిస్తూ, వల్లభనేని వంశీ మోహన్ సూచిం చగా పార్టీ అధిష్టానం ఆమోదముద్ర వేసింది. జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజల్లో మరింత తీసుకెళ్లడానికి కృషి చేస్తానని వెంకట్రావు తెలిపారు. ఉత్తర్వులను పార్టీ జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి తోట వెంకయ్య, పార్టీ నాయకులు వైవిఆర్, బాబు అందజేశారు.

NOTICE

BEFORE THE HON'BLE PRINCIPAL FAMILY COURT JUDGE cum 14 th ADDITIONAL DISTRICT JUDGE AT : VIJAYAWADA
G.W.O.P.NO.21/2024

Between:
GOLLA JAYARAM ....Petitioner
And
Nil ....Respondents

పై నెంబర్ G.W.O.P. లో పిటిషనర్ మైనర్ అగుట చేత వారి తండ్రి గారు గార్డియన్ గా ఈ పిటిషన్ దాఖలా చేసి సదరు దిగువ షెడ్యూలు ఆస్తిని గార్డియన్ గా అమ్ముకొనుటకు పై తెలిపిన G.W.O.P. నెంబర్ నందు అనుమతి కొరకు సదరు పిటిషన్ ను దాఖలా చేసినారు. కనుక పై విధముగా చేయుటకు ఎవరికైనను అభ్యంతరములు వున్నా ఎడలపైకోర్టువారి ఎదుట ది.30-05-2024వతేదీన ఉదయం గం.10.30 ని.లకు హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల శ్రీ కోర్టు వారు తదుపరి పై ఉత్తర్వులు జారీ చేయగలరని తెలియజేయటమైనది.

SCHEDULE OF THE PROPERTY

An extent of Ac.0.59 cents of half share Land from out of Ac.1.18 cents which is undivided and unspecified situated in R.S.No.194/1 and Sub divided as R.S. No.194/1A of KANKIPADU Village, Grama Panchayati and Mandal,Krishna District and within the limits of Sub Registrar of Kankipadu, Krishna District being bounded by:"East : Land of Bandi Krishna Rao,South : Land of Pasam Mohan Rao, West : Land of Pasam Mohan Rao,North : Land of Pasam Mohan Rao,Extent : Ac.0.59 cents or equalant to 0.239 Hectors.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 30-05-2024
ఇట్లు
బి.వి. సతీష్ ,జి. రవీంద్ర ప్రసాద్,
పిటిషనర్ తరుపు న్యాయ వాదులు,
విజయవాడ-10, మొబైల్: 9393992979

Format C-1

(For Candidate to Publish in Newspapers, TV)
Declaration about Criminal Cases

(As per the Judgment dated 25th September, 2018, of Hon'bel Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Unior of India & Anr)

Name and Address of Candidate : **BOYINA BUDDA PRASAD**
Hamsaladeevi, H/o Palakayatippa, Koduru Mandal, Krishna District, Andhra Pradesh - 521328

Name of Political Party : **NAVARANG CONGRESS PARTY**
(Indipendent Candidates shoud write " Independent" here)
Name of Electikon : **LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH**
Name of Constitunecy : **76 - AVANIGADDA**

I, **BOYINA BUDDA PRASAD** Candidate for the above mentioned election, declare for public information and following details about my criminal antecedents.

(C) Pending Criminal Cases :

Sl.No.	Name of the Court	Cases No. and dated	Status of case(s)	Section(s) of Act concerned and Brief description of offence(s)
1.	JFCM, Avanigadda	353/2020	Pending	U/s 341, 323 r/w 34 IPC

(D) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of Court & date(s) of order(s)	Description of Office(s) & Punishment imposed	Maximum Punishment imposed
N.A	N.A	N.A	N.A
N.A	N.A	N.A	N.A
N.A	N.A	N.A	N.A

SD/- BOYINA BUDDA PRASAD,
NAVARANG CONGRESS PARTY,
76-AVANIGADDA

13న వేతనంతో కూడిన సెలవు

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : సాధారణ ఎన్నికలు 2024 సంబం ధించి కృష్ణా జిల్లాలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈ నెల 13 వ తేదీ పోలింగ్ జరగనున్న దష్ట్యా, కష్ణాజిల్లాలో ఏదైనా వ్యాపార పారిశ్రామిక, అండర్ టేకింగ్, ఏ ఇతర సంస్థలలో పనిచేస్తున్న వ్యక్తులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 లోని సెక్షన్ 135 బి(1) ప్రకారం ఈ నెల 13వ తేదీని వేతనంతో కూడిన సెలవుగా ప్రకటిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీచర్స్ పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందే శ్రీరామ్ మూర్తి ప్రారంభ కేంద్రం వద్దకు వెళ్లి ఉపాధ్యాయులను ఓట్లు అభ్యర్థించారు. పోలింగ్ కేంద్రానికి వచ్చే ఉపాధ్యాయులను కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపవలసిందిగా కోరుతూ హస్తం గుర్తుకు ఓట్లు వేయాలని తద్వారా రాష్ట్రా అభివద్ధికి సహకరించాలని కోరారు.

కొనకళ్ల పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-చల్లపల్లి : మాజీ ఎంపీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు పుట్టినరోజు వేడుకలు చల్లపల్లిలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం జరిగాయి. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, తెలుగుమహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కష్ణకుమారి, మహిళా నేతలు బోలెం నాగమణి, బావిశెట్టి కనకదుర్గలు కేక్ కట్ చేశారు. ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, షేక్ నభీ ఘోరి పాల్గొన్నారు.

In the Court of the Hon'ble Motor Accident Claims Tribunal Hon'ble VIIIth Addl. Judge, SC, ST Court, Eluru

M.V.O.P. No. 30/2024

Between:
Borra Sirisha @ Sireesha ***...Petitioner***
&
Pendyala Venkata Rama Rao & Others
...Respondents

Steps Petition filed behalf of the Petitioner under Order-5, Rule 20 of C.P.C.

To
2nd Respondent:

Yeleswarapu Bhaskar, S/o. Gopal, Owner of Motor Cycle bearing No. AP 16 DY 1404, H.No. 6-53, SF2, Kolla Farm Road, Prasadampadu, Vijayawada, అనువారికి

పై నంబరు గ్రంథంలో నోటీసులు అమలు కొరకు **ది. 28-5-2024 ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపనలు తెలుపుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమందు సంగతులు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బద్ది వరహాలరావు
బద్ది శిరీష, అడ్వకేట్స్
ఏలూరు, సెల్: 9440653935

Format C-1
(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil(No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr).

Name and address of Candidate : **ARUNA KUMARI PRATHIPATI** W/o. Prathipati Ravi Sankar, D.No. 4-144/A, GF-2, Spoorthi residency, High School road, Ramavarappadu, Vijayawada rural, Krishna dist, Andhra Pradesh – 521108.

Name of political party : Independent
(Independent candidates should write "Independent "here)
Name of Election : General Election 2024 for Legislative Assembly Andhra Pradesh
Name of Constituency : 71-Gannavaram Assembly Constituency

I **ARUNA KUMARI PRATHIPATI** (name of candidate) a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending criminal cases

S.No.	Name of Court	Case No. and Dated	Status of case(s)	Section (s) of /ets concerned and brief description of offence(s)
1	Satya Narayanapuram Police station	FIR No. 646/2017	Charge Sheet Not Framed	Fir No. 646/2017 Satyanarayanapuram Police station Sections 151 Cr.P.C
2	Not Applicable	NA	NA	NA
3	Not Applicable	NA	NA	NA

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of court & date(s) of orders(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable
3	Not Applicable	Not Applicable	Not Applicable

ARUNA KUMARI PRATHIPATI
INDIPENDENT

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
ఆదివారం
5 మే 2024

అవనిగడ్డలో వైసిపి అభ్యర్థి ర్యాలీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు భారీ ర్యాలీ నిర్వహించారు. శనివారం ఆయన అవనిగడ్డ పార్టీ కార్యాలయం నుండి వందలాది మంది నాయకులు కార్యకర్తలు అభిమానులతో పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి కొత్తపేట, రామకోటిపురం, రామచంద్రపురం, మాచవరం, కొత్తపాలెం నుండి విశ్వనాథపల్లి సాలెం పాలెం ఉల్లిపాలెం మీదగా కోడూరు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా బందరు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు, అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థిగా తనకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అఖండ విజయం చేకూర్చవలసిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ చైతన్య రథం పై ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు నియోజకవర్గ యూత్ నాయకులు సింహాద్రి వికాస్, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, రామచంద్రపురం సర్పంచ్ వాకా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గన్నవరంతో
సుందరయ్యకు ఎంతో అనుబంధం

భరత మాత ముద్దు బిడ్డ సుందరయ్యారా..
సమతా మమతల రూపం చల్లనయ్యరా..

ఓ కవి కలం నుంచి జాలువారిన పైచరణాలు విన్నంతనే భారత దేశంలో ఏ విప్లవకారుడుకైనా ఒళ్లు గగుర్పొడుస్తుంది. పీడిత ప్రజల ప్రియతమ నాయకుడైన ఆయన గన్నవరం నుంచి మూడుసార్లు రాష్ట్ర శాసనసభకు ఎన్నిక కావడం గన్నవరం ప్రాంత ప్రజల అదృష్టంగానే చెప్పుకోవాలి. ఒక కమ్యూనిస్టు వ్యవస్థాపకుడు.. మొట్ట మొదటి పార్లమెంటు (1952)లో ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఎదురుగా ప్రతిపక్ష నాయకుడిగా కూర్చొని దేశ సమస్యలపై పనిచేసిన పుచ్చలపల్లి సుందరయ్య... 1955, 1962, 1978ల్లో గన్నవరం శాసనసభ్యుడుగా పనిచేశారు. కేవలం గన్నవరం నియోజకవర్గ సమస్యలేగాక రాష్ట్ర వ్యాప్త సమస్యలన్నింటినీ పరిష్కరించేలా ఆయన శాసనసభలో ప్రభుత్వంపై పోరాడారు. అలా ఆయన గన్నవరంతోపాటు రాష్ట్రమంతటికీ ప్రతినిధిగా వ్యవహరించారు.

పార్లమెంటరీ చరిత్రలో గన్నవరం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు సాధించిన తొలి వ్యక్తి కూడా సుందరయ్యే. శాసనసభకు సైకిల్‌పై వెళ్లిన తొలి ప్రజాప్రతినిధి కూడా బహుశా భారత రాజకీయ చరిత్రలో ఆయనే. నిక్కరు, కురచ చేతుల చొక్కా ధరించి, కాగితాల ఫైలు పుచ్చుకొని, భోజనం క్యారియరుతో శాససభలోకి అడుగుపెట్టే సుందరయ్యను చూసి ఆనాటి ఇతర పార్టీల సభ్యులు ముక్కున వేలేసుకునేవారు. అంతేకాదు శాసనసభలో ఆయన ప్రసంగాలను అత్యంత శ్రద్ధగా, నిశ్శబ్దంగా వినేవారు. ఆ విధంగా ఆయన గన్నవరానికి దేశవ్యాప్త గుర్తింపు తెచ్చారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యవస్థాపకుడైన సుందరయ్య గన్నవరం నుంచి పోటీచేయడానికి.. ఇక్కడి పోరాట పటిమ, కమ్యూనిస్టులు చేసిన అనుపమ త్యాగాలు ఆయనను పురికొల్పాయి. చారిత్రాత్మకమైన వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట పోరాటాన్ని నాటి సుందరయ్య నడిపారు. ఆ కాలంలో నిజాం రజాకారు మూకలు కమ్యూనిస్టులపై దాడులు, కాల్చివేతల నేపథ్యంలో అక్కణ్ణుంచి తలదాచుకునేందుకు వచ్చిన కమ్యూనిస్టులకు కృష్ణాజిల్లా ప్రజలు ఆశ్రయమిచ్చి అక్కున చేర్చుకున్నారు. దానిలో భాగంగా తెలంగాణా పోరాట నేతలకు ఆశ్రయమిస్తున్నారనే మిషతో ఈ జిల్లా కమ్యూనిస్టులపై కూడా అఘాయిత్యాలు జరపడం మొదలు పెట్టారు. అనేక మంది వీర యోధులను కాల్చి చంపారు. తెలంగాణాకు వెనుకతట్టుగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన గన్నవరం తాలూకా కమ్యూనిస్టు నాయకుడు చింతపల్లి పాపారావును తొలిగా ప్రభుత్వం పొట్టనబెట్టుకుంది. అది మొదలు తాలూకా మొత్తం 24 మంది కమ్యూనిస్టు యోధులను దారుణంగా కాల్చి చంపింది. వారిపై సంఘీభావంతోనే ఆయనిక్కడ మూడుసార్లు పోటీచేశారు. 1952లో ఆంధ్రలో కమ్యూనిస్టులు బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిచారు. అప్పుడాయన రాష్ట్రంలో ఎక్కడి నుంచయినా పోటీ చేసి గెలవగలిగిన కమ్యూనిస్టు ఉద్యమం ఉంది. కానీ ఆయన ఇక్కడి అమర వీరులు, ప్రత్యేకించి యావత్ కృష్ణాజిల్లా అమరవీరులకు సంఘీభావంగా గన్నవరం నుంచే పోటీచేశారు.

మూడు దఫాలూ 15 సంవత్సరాలపాటు ఎమ్మెల్యేగా పనిచేసిన సుందరయ్య... ప్రధానంగా మూడు సమస్యలకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారు. ఒకటి మంచినీటి కొరత తీర్చడం, రెండు గ్రామాల్లో విద్యుదీకరణ చేపట్టడం, మూడు రహదారులు వేయడం. ఈ లక్ష్యాన్ని ఆయన పరిపూర్తిగా నెరవేర్చారు. ఒకటి అరా మిగిలిపోయినప్పటికీ తాను చిట్టచివరి ఎమ్మెల్యేగా పనిచేసిన కాలం 1978-83లో వాటిని పూర్తి చేశారు. రహదారి సౌకర్యం లేని చిక్కవరం శివారు కండ్రిక గ్రామానికి కార్యకర్తలతో కలిసి స్వయంగా నడిచి వెళ్లి ఆ గ్రామస్థుల అభ్యర్థనలను స్వీకరించారు. వారికి వాగ్దానం చేసిన మేరకు ఆ ఊరికి స్వతంత్ర భారత చరిత్రలో మొట్టమొదటిసారిగా చిక్కవరం నుంచి రోడ్డు ఏర్పడింది. ఇది ఆగ్రామస్తులను ఎంతగానో పులకించింది. ఈ నాటికీ ఆ గ్రామస్తులు సుందరయ్యగారి చలువవల్లే తమకు రహదారి ఏర్పడిందని ఎంతో సంతోషంగా చెబుతారు. మళ్లీ ఆరోడ్డును మరింత పెద్దదిగా చేసిన ఘనత కూడా సిపిఎందే. పార్టీ పక్షాన జెడ్‌పిటిసిగా గెలుపొందిన మల్లంపల్లి జయమ్మ తన నిధుల నుంచి ఆనాడు సుందరయ్య వేయించిన రహదారిని మరింత విస్తరించారు. సుందరయ్య చివరిసారిగా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గన్నవరం ప్రాంతంలో పార్టీ నిర్మాతల్లో ఒకరైన కామ్రేడ్ అట్లూరి శ్రీమన్నారాయణ సమితి అధ్యక్షులుగా ఉన్నారు. సుందరయ్య, అట్లూరి కలిసి తాలూకాలో గ్రామగ్రామాన పక్కా ఇళ్లు కట్టించారు. గన్నవరం నియోజకవర్గంలో పక్కా ఇళ్లు కట్టించడం అదే తొలిసారి. సుందరయ్య ఏ గ్రామానికి వెళ్లినా గ్రామసభ ఆద్యంతం ఆసక్తిదాయకంగా నిర్వహించేవారు. ముందుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించేవారు. ఆ తరువాత ప్రజలను తమ సమస్యల గురించి చెప్పమనేవారు. వారు చెప్పిన సమస్యలను డైరీలో రాసుకునేవారు. అన్నీ అయ్యాక సమస్యల జాబితాను ప్రజల సమక్షంలో చదివేవారు. వాటిలో తాను ప్రథమ ప్రాధాన్యత ఇచ్చేవి ఆ జనంలోనే చదివిచెప్పేవారు. ఆ ప్రకారంగా ఆయన గ్రామీణ సమస్యలపై పనిచేసి ప్రజలకు ఎంతో ప్రీతిపాత్రుడైన నాయకుడయ్యారు. అలాగే తొలితరం కమ్యూనిస్టు డాక్టర్ సిల్ రాయుడు కూడా దాదాపు 25ఏళ్లకుపైగా గన్నవరం సమితి అధ్యక్షుడుగా పనిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు.

- డెస్క్

కాంగ్రెస్ గెలుపు చారిత్రక అవసరం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నంలోని స్థానిక మల్కాపట్నం, పికేఎం కాలనీ తదితర ప్రాంతాలలో మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అబ్దుల్ మతీన్ శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన చారిత్రక అవసరాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ జగన్ కు ఓటు వేసినా చంద్రబాబుకు ఓటు వేసినా అది బిజెపి ఖాతాలోకి వెళుతుందని,గత పది సంవత్సరాలలో జగన్ గాని చంద్రబాబు గాని కేంద్రం నుండి ఏ ఒక్క రూపాయి తీసుకురాలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ పార్టీ అయినా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి గెలిస్తేనే కేంద్రంలో కాంగ్రెస్, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రతి రూపాయి కేంద్రం నుండి తెచ్చుకోవచ్చని రాష్ట్రాన్ని అభివద్ధి చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొడాలి శర్మ ,బూర సుబ్రహ్మణ్యం, సిహెచ్ రాజేష్, ఈడే రామారావు, సిపిఐ నాయకులు మోదు మూడి రామారావు, మోదుమూడి అరుణ కుమారి, మరియు ఇండి యా కూటమి నేతలు పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న అబ్దుల్ మతీన్, ఇండియా వేదిక నాయకులు

వైసిపి, టిడిపి పాలనలో
విజయవాడ పట్ల పూర్తి నిర్లక్ష్యం

- మీట్ ది ప్రెస్‌లో సిపిఎం సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావు
- భూకబ్జా, పార్టీ ఫిరాయింపుదారులను ఓడించాలని పిలుపు
- 'విజయవాడ మార్పు కోసం' ముందడుగు వేసే సిపిఎంను గెలిపించాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి - విజయవాడ : ప్రస్తుత వైసిపి, గత టిడిపి పాలనలో దశాబ్ద కాలంగా విజయవాడ నగరం పూర్తి నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురైందని ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్.బాబూరావు అన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. చదువుకున్న యువతీ యువకలకు, నిరుద్యోగులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. ఇక్కడ అవకాశాలు లేక చదువుకున్న వారు బెంగుళూరు, హైదరాబాద్ లేదా విదేశాలకు వెళ్లక తప్పడం లేదన్నారు. పరిశ్రమలు కూడా మూతపడటంతో ఉన్న ఉపాధి కూడా దెబ్బతిని పోయిందన్నారు. ఫ్లైఓవర్లు, బ్రిడ్జిలు, ఆర్‌యుబిలు తదితర మౌలిక సదుపాయాల కల్పనలో కూడా వైసిపి, టిడిపి ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ఐటి రంగం విస్తరణ జరగలేదన్నారు. ప్రధానంగా విజయవాడ అంటేనే వాణిజ్యం, రవాణా, భవన నిర్మాణం, ఆటో, మోటార్ రంగాలకు ప్రసిద్ధి అని, కానీ ఈ రంగాలన్నీ గత పదేళ్లలో పూర్తిగా క్షీణించిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకొచ్చిన పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి, కరోనా, ఇసుక కొరత వల్ల కూడా నగరం ఆయా రంగాల్లో దెబ్బతిన్నదన్నారు. హోటల్స్ వంటి సర్వీసు రంగం కూడా దెబ్బతిన్నదన్నారు. విజయవాడ రైల్వే స్టేషన్‌ను లీజు పేరుతో ప్రైవేటుపరం చేస్తున్నారని అన్నారు.

భూకబ్జాదారులను, పార్టీ ఫిరాయింపుదారులను ఓడించండి

భూకబ్జాదారులు, పార్టీ ఫిరాయింపుదారులను ఓటు అనే ఆయుధం ద్వారా బుద్ధి చెప్పాలని బాబూరావు పిలుపునిచ్చారు. రాష్ట్రానికి కనీసం రాజధాని కూడా లేకుండా చేసిన విషయంలో ప్రధాన ముద్దాయిగా కేంద్రంలోని బిజెపి-మోడీ ఉన్నారని అన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ప్రత్యక్షంగా టిడిపి, జనసేన, పరోక్షంగా వైసిపి ఆ పార్టీకి మద్దతు ఇస్తున్నాయని విమర్శించారు. ప్రజాభీష్టానికి విరుద్ధంగా, రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసిన బిజెపితో ఈ పార్టీలన్నీ ఎందుకు అంటకాగుతున్నాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు కూడా ఈ పార్టీలను నిలదీయాలని బాబూరావు కోరారు. వైసిపి, టిడిపిలకు కనీసం స్థానికంగా మేనిఫెస్టో లేకపోవడం శోచనీయమన్నారు.

'విజయవాడ మార్పు కోసం' ముందడుగు వేసే సిపిఎంను గెలిపించండి

విజయవాడ మార్పు కోసం ముందడుగు వేసేందుకు రాజీలేని పోరాటం చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బాబూరావు విజ్ఞప్తి చేశారు. విజ్ఞత కలిగిన ఓటర్లు సుత్తి కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓటు వేయడం ద్వారా నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచుకోవడానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 'విజయవాడను మారుద్దాం' నినాదంతో తాము ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశామన్నారు. ప్రజాపోరాటాల చరిత్ర కలిగిన సిపిఎంను గెలిపిస్తే విఎంసి ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి కృషి చేస్తానన్నారు. ప్రజలపై భారాలు పడకుండా, అభివృద్ధికి బాటలు వేసేలా ప్రభుత్వంతో పోట్లాడి నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. ఉపాధి, గృహ నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. చెత్త పన్ను, నీటి మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమించి వాటిని తిప్పికొట్టేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను తగ్గింపునకు కృషి చేస్తానన్నారు. నగరంలో ఖాళీగా ఉన్న డిస్నీల్యాండ్, ఇతర ఖాళీ స్థలాలు 80 ఎకరాల వరకు ఉన్నాయని, వాటిని పేదలకు ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేస్తామన్నారు. ఇళ్ల పునర్మిణానికి రూ.5 లక్షల వరకు బ్యాంక్ రుణాలు ఇప్పిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా వేదిక బలపరస్తున్న విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సిపిఐ అభ్యర్థి జి కోటేశ్వరరావును, కాంగ్రెస్ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి పి.నాంచారయ్య, విజయవాడ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వల్లూరు భార్గవ్‌ను గెలిపించాలని బాబూరావు కోరారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కంచల జయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చందు జనార్ధన్, చావా రవి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సింగ్‌నగర్‌లో బాబూరావు రోడ్ షో

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్: విజయవాడ సింగ్‌నగర్‌లోని ప్రకాష్‌నగర్, రాజీవ్‌నగర్లలో ఇండియా వేదిక బలపరిచిన సెంట్రల్ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు శనివారం రోడ్ షో నిర్వహించారు. ప్రకాష్‌నగర్‌లో కూరగాయల మార్కెట్, ఫిష్ మార్కెట్, రాధానగర్, ఎల్‌బిఎస్ నగర్, పైపుల రోడ్డు ప్రాంతాల్లో జరిగిన రోడ్ షోలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ టిడిపి, వైసిపిలకు ఓట్లు వేస్తే బిజెపి ప్రభుత్వా నికి వేసినట్లేనన్నారు. విజయవాడ అభివృద్ధి కమ్యూనిస్టులతో సాధ్యమన్నారు. గతంలో సింగ్‌నగర్, ప్రకాష్‌నగర్, రాజీవ్‌నగర్ ప్రాంతాలలో ఎలాంటి అభివృద్ధి జరిగినా కమ్యూనిస్టుల హయంలోనే జరిగిందన్నారు. పార్టీలు మారే వారికి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. వెల్లంపల్లి పశ్చిమ నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారు, సెంట్రల్ నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేయడం కోసం వచ్చారో ప్రజలకు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, ఎపిసిసి ఉపాధ్యక్షులు వి.గురునాథం, ఎంఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాసరావు, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణ రావు, అధ్యక్షులు కె.దుర్గారావు, డివిజన్ నాయకులు నాగేశ్వరావు, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసిపితోనే సంక్షేమం సాధ్యం : కొడాలి

ప్రజాశక్తి - గుడివాడ : ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం శనివారం 38వ రోజుకు చేరుకుంది. ఉదయం మండలంలోని దండిగానపూడి, అనమనపూడి, గొంగళ్ళమూడి, గండేపూడి, పొణుకుమాడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నాని, సాయంత్రం తమిరిస గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా గ్రామాల్లోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే కొడాలి నాని నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ జగన్‌కు ఓటేస్తే పథకాల కొనసాగింపు ఉంటుందని, చంద్రబాబుకు ఓటేస్తే పథకాల ముగింపు అని ఆయన విమర్శించారు. బంగారు భవిష్యత్తు కోసం ఫ్యాను గుర్తుకు రెండు బటన్లు నొక్కాలని కొడాలి నాని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ పెయ్యల ఆదాం, జడ్పిటిసి కందుల దుర్గాకుమారి, ఏపీ టూరిజం డైరెక్టర్ నగుళ్ళ సత్యనారాయణ, కష్ణాజిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ కొండపల్లి రంగారెడ్డి పాల్గొన్నారు.

ప్రజా, రైతు సమస్యలను విస్మరించిన బిజెపి

- ఇండియా వేదిక గెలిస్తేనే దేశానికి మనుగడ
- సిపిఎం గన్నవరం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తుం డటంతో ఇండియా వేదిక ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అందులో భాగంగా గన్నవరం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావు శనివారం గన్నవరం మండలం సూరంపల్లి, మాదల వారి గూడెం, చన్నుపల్లి వారిగూడెం, తెంపల్లి,బల్లిపర్రు వీరపనేని గూడెం గ్రామాల్లో విస్తత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదేళ్లలో మోదీ సర్కారు ప్రజలు, రైతు సమస్యలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. కేవలం కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టడమే లక్ష్యంగా పనిచేసిందని ధ్వజమెత్తారు. అదానీ, అంబానీల కోసమే ప్రధాని మోదీ పనిచేస్తున్నారన్నారు. 143 కోట్లమందికి ప్రధానిగా ఉన్న నరేంద్రమోదీ ఎన్నికల ప్రచారంలో క్రైస్తవులకు, ముస్లింలకు వ్యతిరేకంగా విషం కక్కుతున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధి ప్రధాని కావాలని పాక్ నేతలు కాంక్షిస్తున్నారంటూ అసత్య ప్రచారం చేస్తున్నా రన్నారు. తిరిగి మోదీ ప్రధానమంత్రి అయితే అంబేద్కర్ రాజ్యాంగాన్ని మంటగలుపుతారని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రిజర్వేషన్లు ఉండవని చెప్పారు. రాష్ట్రంలో ముస్లింలకు ఇస్తున్న నాలుగు శాతం రిజర్వేషన్ల రద్దు చేస్తామని బహిరంగంగా ప్రకటిస్తున్నారని, దీనిపై మైనారిటీలు ఆలోచించాలని కోరారు. ఇండియా వేదిక గెలుపుతోనే దేశం అభివద్ధి చెందుతుందని స్పష్టంచేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన, వైసీపీ ఎంపీలు గెలిస్తే... మోదీకి మరోసారి దాసోహం కాకతప్పదని రామకష్ణ వివరించారు. ప్రజల సమస్యలను అసెంబ్లీలో వినిపించే సీపీయం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ రఘు, మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, కెవిపిఎస్ నాయకులు మిరప నాగేశ్వరరావు, గొంగటి వీరాజు, రమేష్, శ్రీను, తాతబ్బాయి, తిరుపతిరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దివిసీమను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం : పవన్‌కళ్యాణ్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ జనసేన అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్, బందరు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరినీ గెలిపించుకోవడం ద్వారానే దివిసీమ అభివద్ధికి బాటలు వేసిన వారు అవుతారని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం అవనిగడ్డలో వరాహ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. విద్యా, వైద్యం, ఉపాధి సాగునీరు సక్రమంగా అందాలంటే ప్రజల కోసం పనిచేసే నాయకుల్ని ఎన్నుకోవాలన్నారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కషి చేస్తామన్నారు. దేవాలయాలకు నిలయమైన దివిసీమను టూరిస్ట్ ప్రాంతంగా అభివద్ధి చేయడంతో పాటు ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతా మన్నారు. మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బందరు పార్లమెంట్ అభ్యర్థి బాలశౌరి, టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు, పామర్రు టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర వర్ల కుమార్ రాజా, స్టార్ క్రికెటర్ జనసేన స్టార్ క్యాంపినర్ అంబటి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్

భళే చిత్రాలు

ఎండలో సైతం...

ఇండియా వేదిక బలపరిచిన విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు శనివారం సింగ్‌నగర్‌లోని ప్రకాశ్‌నగర్, రాజీవ్‌నగర్‌లో రోడ్ షో నిర్వహించారు. ఎండను సైతం లెక్కచేయక మహిళలు, కార్మికులు, జర్నలిస్టులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రచారం ఉధృతం

60వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బాబూరావు సతీమణి

సిపిఎం సెంట్రల్ అభ్యర్థి సతీమణి సునంద ప్రచారం

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : ఇండియా కూటమి బలపరిచిన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి చిగురుపాటి బాబూరావు సతీమణి చిగురుపాటి సునంద సెంట్రల్ నియోజకవర్గం 61 డివిజన్ శాంతినగర్, 60 డివిజన్ జి అండ్ ఎఫ్ బ్లాక్‌లో పర్యటించారు. శనివారం పర్యటించారు. కాలనీలో ఇంటింటికి తిరిగి స్థానికులకు సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు ప్రజల కోసం పోరాడే వ్యక్తిని పిలిస్తే పలికే వ్యక్తిని విజయవాడ అభివృద్ధి కోసం పోరాడే వ్యక్తి అని అన్నారు. శాంతినగర్‌లో చేసిన పోరాటాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జ్ చింతల్ శ్రీనివాస్ తిరుపతిరావు ఆర్ శివ పార్వతి సిహెచ్.అరుణ, ఎం.రమ ణమ్మ, ఎం.శివమ్మ, వెంకటేశ్వరరావు, మహేశ్వరి, భార్గవ్, 60వ డివిజన్ కార్యదర్శి ఎం.రత్నకుమారి స్థానిక నాయకులు ఎ.సుశీల వై.లలిత, పి.మరియమ్మ రాజేశ్వరి పాల్గొన్నారు.

సిపిఐ పశ్చిమ అభ్యర్థి కోటేశ్వరరావు ప్రచారం

ప్రజాశక్తి - భవానీపురం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న సందర్భంలో కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యలపై చట్ట సభల్లో ప్రశ్నించే కమ్యూనిస్టులను ఈ ఎన్నికల్లో గెలిపించాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి జి.కోటేశ్వరరావు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం భవానీపురం ఐరన్ యార్డ్‌లో ముఠా కార్మికులతో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు. ఎన్నికల కోసం డబ్బులు ఖర్చు చేసే వారు గెలిచిన తరువాత వాటిని సంపాదించుకోవటానికే ప్రయత్నిస్తారన్నారు. తాను కార్పొరేటర్‌గా పనిచేసిన కాలంలోనే ఐరన్ యార్డులో రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించటం జరిగిందన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనకు 'కంకి- కొడవలి' గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. బ్యాలెట్ పత్రంలో సీరియల్ నంబర్ ఐదు గుర్తుంచుకోవాలన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి సీపీఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీహెచ్.బాబూరావుకు 'సుత్తి- కొడవలి- నక్షత్రం' గుర్తుపై, విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాంచారయ్యకు, విజయవాడ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న వల్లూరు భార్గవ్‌కు 'హస్తం' గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సిఐటియు విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి సీతారాములు, ఏఐటీయూసీ విజయవాడ నగర కార్యదర్శి మూలి సాంబశివరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై పోరాడేది వామపక్ష పార్టీలేనని స్పష్టం చేశారు. ముఠా కార్మిక సంఘాల నాయకులు శ్రీనివాసరెడ్డి, శ్రీరామచంద్రమూర్తి, బత్తు తిరుపతయ్య, కన్నె వెంకటేశ్వర్లు, కష్ణ, కొండ, కబీర్ పాల్గొన్నారు.

64వ డివిజన్లో సిపిఎం నాయకుల ప్రచారం

సెంట్రల్ నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబురావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఐద్వా సెంట్రల్ కార్యదర్శి జి ఝాన్సీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబురావును గెలిపించాలని పిలిస్తే పలికే నాయకులు కావాలని ప్రజల అవసరాలకు స్పందించే నాయకులు అవసరమని విజయవాడ అభివృద్ధి చెందాలంటే సిహెచ్.బాబురావును భారీ మెజార్టీతో గెలిపించాలని టిడిపి జనసేన వైసిపి బిజెపిని ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కమల వెంకటరెడ్డి పిచ్చమ్మ ఆంజనేయులు కష్ణ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థి తాంతియా ప్రచారం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం, అక్కపాలెం, మునుకుళ్ల, వావి లాల, రాజుగూడెం, ఎర్రమాడు గ్రామాల్లో ఇండియా వేదిక బలపర్చిన కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అభ్యర్థి లాంతాంతియా కుమారి శనివారం విస్తృతంగా ఎన్నికల ప్రచార నిర్వహించారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వస్తే ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుందని, అవినీతి లేని పరిపాలన అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు నాగుల్ మీరా, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి పల్లిపాడు శ్రీనివాసరావు కడియాల నాగేశ్వరావు చక్రాల హరిబాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రజాస్వామ్యం మనుగడ సాధించాలంటే కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని విజయవాడ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లూరు భార్గవ్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో నందిగామ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి మందా వజ్రయ్యతో కలిసి శనివారం కంచికచర్లలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ భవిష్యత్తు మారాలంటే పాలన మారాలని తెలియజేస్తు ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోలో వివరాలతో కూడిన కరపత్రాలను అందజేశారు.

ఇండియా వేదిక అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి - మైలవరం : జి.కొండూరు మండలంలోని గడ్డ మణుగు, చెరువు మాధవరం, మునగపాడు, సున్నంపాడు, దుగ్గిరాలపాడు గ్రామాలలో శనివారం ఇండియా వేదిక మైలవరం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొర్రా కిరణ్ విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్, మైలవరం నియోజకవర్గం సిపిఎం ఇన్చార్జి పివి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రత్యేక హోదాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. వైసిపి, టిడిపి జనసేనలకు ఎవరికి ఓటు వేసిన అది బిజెపి ఖాతాలోకి వెళ్తుందని అన్నారు.

ఉదయభాను ప్రచారం

జగ్గయ్యపేట : టిడిపి అధినేత చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలేనని, మరోసారి తప్పుడు హామీలతో ప్రజల ముందుకు వస్తున్నాడని దానిని ఎవరూ నమ్మవద్దని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట, గండ్రాయి గ్రామాల్లో ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఉదయభాను మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు.

రాజగోపాల్ సతీమణి ప్రచారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలన చేపట్టి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కొనసాగితే అన్ని వర్గాల వారికి సమన్యాయం సమకూరుతుందని టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సతీమణి శ్రీరాం శ్రీదేవి అమ్మాజీ అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని కాకాని నగర్, డాంగేనగర్ 41, 42, 43, 44 బూత్ లలో టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల మహిళల నాయకులతో కలిసి శ్రీరాం శ్రీదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రచారం

జగ్గయ్యపేట : ప్రచారంలో భాగంగా శనివారం మండలంలో తిరుమలగిరి, ధర్మవరప్పాడు తండ గ్రామాలలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి, తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో సామినేని ప్రచారం

జగ్గయ్యపేటలో టిడిపి అభ్యర్థి శ్రీరాం తాతయ్య సతీమణి ప్రచారం

తిరువూరులో కాంగ్రెస్ అభ్యర్థి తాంతియా ప్రచారం

కంచికచర్లలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

ANNEXURE - 27

(CHAPTER 3, PARA 3.5)

FORMATS C-1 TO C-5

This may be published in Newspapers and TV from the day following the last date forwithdrawalof candidature and upto two days before the date of poll

Format C-1
(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **DEVINENI AVINASH_S/O D.RAJASEKHAR (NEHRU)** RESIDENT OF D.NO : 48-4-16,ASHOK GARDENS,GUNADALA, VIJAYAWADA – 520004.NTR DISTRICT.AP.

Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS**

Name of Election : **GENERAL ELECTIONS AP.STATE ASSEMBLY - 2024**

*Name of Constituency : **81-VIJAYAWADA EAST ASSEMBLY CONSTITUENCY**

I DEVINENI AVINASH , a candidate for theabovementioned election, declare for public information the following details aboutmy criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	NOT APPLICABLE	FIR NO: 447/2017 Machavaram PS	UNDER INVESTIGATION	U/S.143.188,290 of IPC
2.	NOT APPLICABLE	FIR NO:570/2015 Patamata PS	UNDER INVESTIGATION	Dharna Case U/S 143,341 & 188 IPC, Sec 30 of AP Police Act

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
2	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

పోస్టల్ బ్యాలెట్ ప్రారంభం

జగ్గయ్యపేట : పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఉద్యోగస్తులకు, పోలింగ్‌లో విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు వివిధ శాఖల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా వివిధ శాఖలోని ఉద్యోగులు వారి ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని మొత్తం 2100 పోస్టల్ ఓట్లు ఉన్నాయి. ఈ ఓట్లు ఆదివారం, సోమవారాల్లో సైతం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నికల విధి నిర్వహణలో పాల్గొనబోయ్యే ఉద్యోగులు, వివిధ శాఖల వారి కోసం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ మొదటి రోజు అవ్వడంతో ఉదయం 11.30 గంటలైన పోస్టల్ బ్యాలెట్ ప్రారంభమైంది. పోస్టల్ బ్యాలెట్ ఆలస్యం అవ్వడంతో ఉద్యోగస్తులు ఎండకు అవస్థలు పడ్డారు. మైలవరం నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు, ఎన్నికల సిబ్బందికి తగిన సలహాలు ఇచ్చారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని మల్కాపురం గ్రామానికి చెందిన పదో వార్డు మెంబర్ సోంపాంగు నాగేశ్వరరావు ప్రమాదవశాత్తు బైక్ ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబాన్ని వైసిపి యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పరామర్శించారు. శనివారం ఈ మేరకు మల్కాపురం గ్రామంలోని మృతుని స్వగృహం వద్దకు వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతుల పరిశీలన

జగ్గయ్యపేట: మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు నరేందర్ సింగ్ బాలి శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, మండలంలోని చిల్లకల్లు, తక్కెళ్లపాడు, అనుమంచిపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను మౌలిక వసతులను పరిశీలించారు. విద్యుత్తు, ఫ్యాన్లు, తాగునీరు, మరుగుదొడ్లు, షామియానా వసతులను సక్రమంగా ఉండేటట్లు తగు చర్యలు తీసుకోమని బి ఎల్‌ఓల ను ఆదేశించారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎలక్షన్ స్టాఫ్ శిక్షణా తరగతులను, పోస్టల్ బ్యాలట్ ప్రక్రియను పరిశీలించారు.

ఎటిఎంలు ఖాళీ

ప్రజాశక్తి - విసన్నపేట : విసన్నపేటలోని బ్యాంకుల ఎటిఎంలలో కొద్దిరోజులుగా నగదు పెట్టకపోవటం వల్ల మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకులు ఎటిఎం పట్టించుకోక పోవడం వలన ప్రజలు ఇబ్బందులను గమనించిన కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వారు మొబైల్ ఎటిఎం వాహనాన్ని ప్రారంభించి పట్టణంలో పలుచోట్ల ఆగుతూ కస్టమర్లకు నగదు బదిలీలు చేసే అవకాశాన్ని కల్పించారు.

మళ్లీ బిజెపి వస్తే రిజర్వేషన్లకు ముప్పు : జూపూడి

మాట్లాడుతున్న జూపూడి

ప్రజాశక్తి...గన్నవరం : దళితులను ఆర్థికంగా ముందుకు నడిపించిన ఘనత సీఎం వైఎస్. జగన్‌కే దక్కుతుందని ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారులు జూపూడి ప్రభాకరరావు పేర్కొన్నారు. స్థానిక రోటరీ ఆడిటోరియంలో శనివారం దళితుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూపూడి మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు ద్వారా లబ్ది చేకూర్చడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచారని తెలిపారు. కేంద్రంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లను పూర్తిగా రద్దు చేస్తుందని ప్రభాకరరావు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్లను కాపాడుకునేందుకు రానున్న ఎన్నికల్లో బీజేపీతో పాటు ఆ పార్టీతో పొత్తులు పెట్టుకున్న టీడీపీ, జనసేనలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. 14 ఏళ్లు సీఎంగా చేశానని చెప్పుకుంటున్న చంద్రబాబు దళితులకు చేసేందేమి లేదన్నారు. చంద్రబాబు పచ్చి అవకాశవాదని అన్నారు. ప్రజలు ఇప్పటికైన వాస్తవాలను గమనించి వైఎస్సార్సీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలకు గత 18 ఏళ్లుగా వంశీమోహన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు, పాల్గొన్నారు.

యువత భవిష్యత్తు కూటమితోనే సాధ్యం : బుద్ధ ప్రసాద్

పార్టీలోకి ఆహ్వానిస్తున్న మండలి బుద్ధ ప్రసాద్

ప్రజాశక్తి - అవనిగడ్డ : యువతకు భవిష్యత్తు కావాలంటే జనసేన టిడిపి బిజెపి అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యమని అవనిగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శనివారం కోడూరు మండలానికి చెందిన యువకులు జనసేన పార్టీలో చేరారు బచ్చు వెంకటేష్ ఆధ్వర్యంలో అతని మిత్ర బృందం అవనిగడ్డకు తరలివచ్చి జనసేన పార్టీలో చేరగా వారికి బుద్ధ ప్రసాద్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బచ్చు వెంకటేష్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదివి ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వలన ఆక్వా రైతుగా జీవితాన్ని కొనసాగిస్తున్నానని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమలు రాకపోవడమే కాకుండా ఆక్వా రైతులు సైతం కరెంటు బిల్లులు భారీగా పెంచి ఆక్వారంగాన్ని దెబ్బతీశారని వెంకటేష్ అన్నారు కార్యక్రమంలో పాల్గొన్న బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ వైసిపి పాలనలో అన్ని రంగాలలో నిర్వీర్యం చేయడం వల్ల రాష్ట్రం ఎంతగానో నష్టపోయిందని జగన్ గురించి తెలుసుకున్న ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. కోడూరు నుండి స్వచ్ఛందంగా యువకులు జనసేన పార్టీలో చేరడం సంతోషించదగ్గ విషయం అన్నారు.

కూటమి గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట స్థానిక కమ్మటూరులో మహిళలు విజయవాడ పార్లమెంట్ కూటమి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) తిరువూరు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావులకు తమ ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ పెద్ద సంఖ్యలో కమ్మటూరులో మహిళలు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలుతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ వెంకట్రావు, పాలబుజ్జి, సాంబారు నాగలక్ష్మి, నాదెళ్ల నాగమణి, నెక్కలపు వాణిశ్రీ, మువ్వా లక్ష్మి, మాచిన సునీత, లత, హైమావతి, ధనలక్ష్మి, మాచిన త్రిపుర,సావిత్రి, వనజ టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తంగిరాల సౌమ్య ప్రచారం

ప్రజాశక్తి - వీరులపాడు : మండల పరిధిలోని జుజ్జూరు, రంగాపురం, చెన్నారావుపాలెం చట్టన్నవరం, చౌటుపల్లి గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్నది కూటమి ప్రభుత్వమే అని తెలిపారు. అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు నాయుడు వల్లే జరుగుతుందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని తెలిపారు.

కెబిఎన్‌లో ఓటర్లకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సాధారణ ఎన్నికల జిల్లా పరిశీలకురాలు మంజురాజపాల్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన సదస్సును శనివారం ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన మంజురాజపాల్ మాట్లాడుతూ కొత్తగా ఓటర్లుగా చేరిన విద్యార్థులు ఓటు వేయటాన్ని బాధ్యతగా గుర్తించాలన్నారు. ఇప్పటి వరకూ కౌమర దశలో ఉన్న విద్యార్థులు ఓటు హక్కు రావటంతో బాధ్యతయుతమైన పౌరులుగా మారారని చెప్పారు. ఓటు హక్కు వినియోగించుకోవటం బాధ్యతగా తీసుకున్నప్పుడు మాత్రమే మంచి వ్యక్తులను ఎన్నుకోవటం, ప్రజాస్వామ్యాన్ని కాపాడినవారమవుతామని వివరించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అధ్యక్షత వహించగా పశ్చిమ నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్ కిరణ్మయి, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ సోమశేఖరరెడ్డి, స్వీప్ నోడల్ ఆఫీసర్ యు శ్రీనివాసరావు, జిల్లా అసిస్టెంట్ రిటెర్నింగ్ ఆఫీసర్ చంద్రబోసు తదితరులు ప్రసంగించారు.

పశ్చిమలో ఆసిఫ్, నాని ప్రచారం

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ పశ్చిమ నియోజక వర్గం, 40వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ వై.ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారం లో భాగంగా విజయ వాడ వైయస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్‌తో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మితో కలిసి పాల్గొన్న విజయవాడ వైయస్సార్సీపీ పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని) ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కార్పొరేటర్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులతో కలిసి పాల్గొన్ని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ కూటమి పార్టీ అభ్యర్థులు వాళ్లలో వాళ్లే గొడవ పడుతున్నారనున్నారు. ఎంపీ కేశినేని నాని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ, ఎంతో మంది నాయకులకు ఆదర్శప్రాయుడయ్యాడని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ కనకదుర్గమ్మ ఫ్లైఓవర్,బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్, ఎయిర్పోర్ట్ కట్టించింది నేనే అని అబద్ధపు ప్రచారం చేసుకుంటూ తిరుగుతున్న వ్యక్తి సుజనా చౌదరి అన్నారు.

వైసిపి అభ్యర్థి నల్లగట్ల ప్రచారం

ప్రజాశక్తి - తిరువూరు : వైసిపి తిరువూరు నియోజకవర్గ అభ్య ర్థి నల్లగట్ల స్వామిదాస్ ఎన్నికల ప్రచారం శనివారం తిరువూరు మండలం జి.కొత్తూరు, చిక్కుళ్ళగూడెం, పల్లేర్లమూడి గ్రామాల్లో విస్తతంగా నిర్వహించారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామిదాస్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శీలం నాగ నర్సిరెడ్డి జడ్పిటిసి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

టిడిపి కూటమి అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి - మైలవరం : టిడిపి కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ శనివారం జి.కొండూరు మండలంలో విస్తతంగా పర్యటిం చారు. వెంకటాపురం, చెవుటూరు, గుర్రాజు పాలెం గ్రామాల్లో పర్యటించి టిడిపికి ఓటేయాలని అభ్యర్థించారు.

నందిగామలో ఇండియా వేదిక అభ్యర్థుల రోడ్ షో

ప్రజాశక్తి- నందిగామ : ఇండియా వేదిక బలపరచిన కాంగ్రెస్ పార్టీ విజయవాడ పార్లమెంటు అభ్యర్థి వల్లూరి భార్గవ్, నందిగామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందా వజ్రయ్య సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి శనివారం సాయంత్రం నందిగామ గాంధీ సెంటర్ లో బారీ రోడ్ షో నిర్వహించారు. నందిగామ రైతు పేట నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మీదుగా పాత బస్టాండ్, భారత్ టాకీస్ సెంటర్, రైతు పేట, చందర్లపాడు బస్టాండ్ సెంటర్, గాంధీ సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. గాంధీ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో పార్లమెంటు అభ్యర్థి వల్లూరి బార్గవ్, నందిగామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందా వజ్రయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే రాష్టానికి ప్రత్యేక హోదా సాధ్యమన్నారు. సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం, సిపిఐ నాయకులు చుండూరు సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల శివ కృష్ణ పాల్గొన్నారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate: **Vallabhaneni Vamsi Mohan, D.no.1-150/4B, Sri Nagar Colony, Gannavaram-521101. Gannavaram Mandal, Krishna District**

Name of political party: **Yuvajana Sramika Rythu Congress Party**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **General Election 2024 for Legislative Assembly Andhra Pradesh**

*Name of Constituency: **71-Gannavaram Assembly Constituency**

I **Vallabhaneni Vamsi Mohan** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	**Special Court for trial of criminal cases relating to elected M.Ps & M.L.As, Vijayawada**	**CC NO. 2481/2023**	**Charges have been framed on 15/02/2024**	**FIR No. 276/2019, Patamata P.S. Sections 188, 143, 149 of IPC & Section 32 of Police Act Unlawful assembly & disobedience to order duly promulgated by the public servant**
2	**Special Court for trial of criminal cases relating to elected M.Ps & M.L.As, Vijayawada**	**CC NO. 2475/2023**	**Charges have been framed on 15/02/2024**	**FIR No. 339/2019, Patamata P.S. Sections 143, 145, 188, 153-A, 149 of IPC & Section 32 of Police Act Unlawful assembly & causing inconvenience to the public and raising slogans**
3	**Special Court for trial of criminal cases relating to elected M.Ps & M.L.As, Vijayawada**	**CC NO. 2479/2023**	**Charges have been framed on 15/02/2024**	**FIR No. 342/2019, Patamata P.S. Sections 188 R/w. 149 of IPC & Section 131 of Representation of Peoples Act and Section 32 of Police Act Raising slogans and causing disturbance to the polling process**

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	**Maximum Punishment Imposed**
1	Not Applicable	Not Applicable	Not Applicable
2	Not Applicable	Not Applicable	Not Applicable
3	Not Applicable	Not Applicable	Not Applicable

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

DR. VAMSI VALLABHANENI,
Yuvajana Sramika Rythu Congress Party

పోలీసుల కవాతు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాబోయే సాధారణ ఎన్నికల నేపథ్యంలో శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించే విధంగా శనివారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సంఘ విద్రోహ శక్తుల నిర్మూలించే దిశగా పోలీస్ వారి సంసిద్ధతను తెలియజేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డీజీపీ, విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డిసిపి హరికృష్ణ పర్యవేక్షణలో వెస్ట్ ఎసిపి మురళీకృష్ణ అధ్యక్షతన టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ గణేష్ నేతత్వంలో కేంద్ర అదనపు బలగాలు, పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బందిని మోహరించుకొని శనివారం సాయంత్రం పంజా సెంటర్, గొల్లపాలెం గట్టు ఏరియాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

దుర్గమ్మను దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి శ్రీ అమ్మవారి దర్శనార్థం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ శనివారం ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం భక్తులకు ప్రతిరోజూ మజ్జిగ పంపిణీలో భాగంగా దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ వేసవి సందర్భంగా భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి సందర్భంగా యాత్రికులకు దేవస్థానంలో చలువ పందిళ్ళు, కూల్ పెయింట్లు, మజ్జిగ పంపిణీ తదితర ఏర్పాట్లపై యాత్రికులు హర్షం వ్యక్తం చేశారు.

పియాజియో ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : పియాజియో మోటార్స్ నుండి అపే బ్యాటరీ ఎలక్ట్రిక్ త్రీ వీలర్‌ను సరికొత్తగా నగర మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు పియాజియో ఏరియా మేనేజర్ కుషాల్ తెలిపారు. నగరంలోని పియోజియో సంస్థ నందు నూతన త్రీ వీలర్‌ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఎక్కువ మంది ఎలక్ట్రిక్ వాహనాల పట్ల ఆసక్తి చూపుతున్నారని దీనికి అనుగుణంగా ఆపే ఆధ్వర్యంలో నూతన మోడల్‌ను తీసుకువచ్చినట్లు తెలిపారు. అపే ఎలక్ట్రిక్ త్రీ విలర్ ఎక్స్‌షోరూమ్ ధర రు. 2.59 లక్షలుగా నిర్ణయించినట్లు తెలిపారు. డీలర్‌షిప్ ద్వారా నెలవారీ రుసుముతో అగ్రశ్రేణి పియోజియో ఆమోదిత బ్యాటరీ సభ్యత్వాన్ని పొందవచ్చని తెలిపారు.

ఆర్థికసాయం

ప్రజాశక్తి విస్సన్నపేట : విస్సన్నపేట మండలం కలగర గ్రామంలో మన ఎన్నారై వల్లభనేని గిరి కొంతమందికి ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులకు, వికలాంగులకు తమ తమ పరిస్థితులు బట్టి రూ.3వేల నుంచి 10 వేల వరకు ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు.

కంటి కేన్సర్‌కు అరుదైన చికిత్స

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : తమ ఆసుపత్రిలో కంటి క్యాన్సర్‌కు అరుదైన చికిత్సను విజయవంతంగా చేసినట్టు నగరంలోని కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్ హెడ్ ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్విపిఈఐ) ఓక్యులర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ అనసూయ గంగూలీ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ రెటినోబ్లాస్టోమా కంటి క్యాన్సర్‌తో బాధపడుతున్న 4 ఏళ్ల బాలికకు మొట్టమొదటి సారిగా ఇంట్రా-ఆర్టీరియల్ కెమోథెరపీ (ఐఎసి) చికిత్సను అత్యంత విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ చికిత్స కోసం ఆ బాలికకు 12 ఇంట్రావీనస్ కీమోథెరపీలను పూర్తీ చేసినప్పటికీ, ఒక కంటిలో కణితి పునరావృతం కావటం వల్ల ఇంట్రా-ఆర్టీరియల్ కెమోథెరపీ (ఐఎసి) నిర్వర్తించాలని నిర్ణయించామన్నారు. ఈ ఇంట్రా-ఆర్టీరియల్ కెమోథెరపీ (ఐఎసి) రెటినోబ్లాస్టోమా చికిత్స కోసం ప్రత్యేకంగా ప్రభావవంతమైన సమర్థవంతమైన క్యాన్సర్ రహిత ఔషధాలను నేరుగా కంటిలోనికి పంపిస్తుందన్నారు. ఈ చికిత్స విధానం పాశ్చాత్య దేశాల్లో ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ, మన భారత దేశంలో పరిమితమైన మౌలిక సదుపాయాలూ ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా ఉన్నాయన్నారు. ఈ ఇబ్బందులను అధిగమించి ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్‌విపిఈఐ)లో ఈ చికిత్సా విధానానికి తగిన వనరులు అత్యంత నైపుణ్యతతో దిగ్విజయంగా పూర్తిచేశామన్నారు. తమ ఇన్‌స్టిట్యూట్లో రెటినోబ్లాస్టోమా రోగుల కోసం అధునాతన చికిత్సా పద్ధతులు ఉన్నాయన్నారు. ఈ సంక్లిష్టమైన చికిత్స విజయవంతం చేయటంలో డా.లక్ష్మి ప్రసన్న.కె, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్, లలిత హాస్పిటల్, గుంటూరు, డా.వీణా అక్కినేని, పీడియాట్రిక్ ఆంకాలజిస్ట్, రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్, డా శ్రీదేవి.వి సీనియర్ ఎనస్తీషియన్, పయనీర్ ఎనస్తీషియా గ్రూపు, విజయవాడ వారు ఎంతో సహకరించారన్నారు.

పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కష్ణా) : జిల్లాలో పోలింగ్ విధులు కేటాయించిన ఉద్యోగులు, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు, పోలీస్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేదీన ఓపిఓలకు,6 వ తేదీన పోలీస్ సిబ్బంది, ఎసెన్షియల్ సర్వీసెస్, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు, తదితరులకు ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల హెడ్ క్వార్టర్స్ లో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఏ జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు ఆ జిల్లాలోనే ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ఆ ప్రకారం కష్ణా జిల్లాలో ప్రస్తుతం పని చేస్తూ ఇతర జిల్లాలో ఓటు ఉన్న ఉద్యోగులకు ఈ నెల 6వ తేదీన మచిలీపట్నం లోని పాండురంగ హైస్కూలులో ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని, వారు అక్కడ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. ఈనెల 7వ తేదీ, 8 వ తేదీలలో నిరంతరం ఫెసిలిటీ కేంద్రాలను రిటర్నింగ్ అధికారుల వద్ద ఏర్పాటు చేస్తున్నామని ఎవరైనా ఇంకనూ తప్పిపోయి ఉంటే తప్పిపోయిన ఓటర్లు కానీ సిబ్బంది గాని పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చున్నారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునేవారు వారికి ఏ నియోజకవర్గంలో ఓటు ఉందో అదే చోట పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోస్టల్ ఓటింగ్

పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ

కోసం ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లు గన్నవరంలో జడ్పీ హైస్కూల్ బాయ్స్, గుడివాడలో వికేఆర్ వి ఎన్ బి ఇంజనీరింగ్ కళాశాల, పెడనలో వాసవి ఇంజనీరింగ్ కళాశాల (నందమూరు), మచిలీపట్నంలో నోబుల్ కళాశాల, అవనిగడ్డలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పామర్రు ఎస్ కె ఆర్ ఆర్ జడ్పీ హైస్కూల్, పెనమలూరులో జడ్పీ హైస్కూల్‌లలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు సంబంధించి మచిలీపట్నం చిలకలపూడిలోని పాండురంగ మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో ఫెసిలిటిషన్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు.

ఆకట్టుకుంటున్న చార్మినార్ ఎగ్జిబిషన్

ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న బబ్బూరి భూపాల్

ప్రజాశక్తి - భవానీపురం : నగరంలోని బబ్బూరి గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన చార్మినార్ ఎగ్జిబిషన్‌ను ప్రముఖ వ్యాపారవేత్త బబ్బూరి భూపాల్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. చార్మినార్ ముఖద్వారంతో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. తమిళనాడుకు చెందిన కళాకారులు సుమారు 400 మంది 50 రోజుల పాటు శ్రమించి చార్మినార్ నమూనాను అందంగా తీర్చిదిద్దారు. ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటెయిన్, సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటోలు దిగేందుకు సందర్శకులు ఆసక్తి చూపారు. ఆటవిడుపు కోసం జైంట్ విల్, మేరి కొలంబస్, బ్రేక్ డాన్స్ ,డ్రాగన్ ట్రైన్, ఇండియన్ టొరాటోరా, ఇటాలియన్ ఐటమ్స్ వంటి ప్రత్యేకమైన ఆట వస్తువులు ఉన్నాయి. మహిళల కోసం బెంగాలీ కాటన్, శారీస్, లక్నో సారీస్, నైటీస్ , కాస్మోటిక్ ,గాజులు అనేకమైన ఆటోబొమ్మలు, హ్యాండ్లూమ్స్ మరియు హ్యాండ్ క్రాఫ్ట్ స్టాల్స్, అనేక రకాల ఫుడ్ స్టాల్స్ ఎగ్జిబిషన్లో అందుబాటులో ఏర్పాటు

చేశారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు పోతుల కష్ణ అయ్యప్ప మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని తెలిపారు. చారిత్రాత్మకమైన చార్మినార్ ను చూసేందుకు హైదరాబాద్ వెళ్లకుండా విజయవాడ బబ్బూరి గ్రౌండ్ లో ఆ నమూనాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విజయవాడ నగర ప్రజలు ఈ ఎగ్జిబిషన్ ను సందర్శించాలని ఆయన కోరారు. తదనంతరం ప్రముఖ పారిశ్రామికవేత్త బబ్బూరి భూపాల్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో సందర్శకుల కోసం చార్మినార్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. హైదరాబాద్ లో చార్మినార్ ఏ తరహాలో ఉంటుందో అదే తరహాలో ఇక్కడ ఏర్పాటు చేసిన చార్మినార్ నమూనా విశేషంగా ఆకట్టుకుటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో సుబ్బారావు పాల్గొన్నారు.

నేడు నీట్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : దేశ వ్యాప్తంగా వైద్య కళాశాలల్లోని సీట్ల భర్తీకి సంబంధించి నిర్వహించే నీట్ - 2024 (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్టు) కు నగరంలో ఈనెల 5వ తేదీ ఆదివారం జరుగనుంది. పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అధికారులు తెలిపారు. పరీక్షకు నగరంలో మొత్తం 15వేల మంది విద్యార్థినీ, విద్యార్థులు రాయనున్నారు. వీరికి సంబంధించి 26 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. పరీక్ష మద్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుంది. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తును ఏర్పాటుచేశారు. విద్యార్థులు అరగంట ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుందని ఆయా పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం : కబేళా విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తుల కారణంగా ఈ నెల 5వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు ఇండస్ట్రియల్ ఏరియా, కబేళా సెంటర్, జోజినగర్, పోలీస్ కాలనీ, టెలిఫోన్స్ కాలనీ, సితార సెంటర్, లేబర్ కాలనీ, మిథిలా నగర్, ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డు , చెరువు సెంటర్, మర్రిచెట్టు సెంటర్, పెద్ద సాయిబాబా గుడి ఏరియా, రైతు బజార్ రోడ్డు, లలితా నగర్, మానవ మందిర్ రోడ్డు, టీవీ కష్ణారావు వీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున వినియోగ దారులు సహకరించాలని విజయవాడ టౌన్ కార్య నిర్వాహక ఇంజనీర్ బి.వి.సుధాకర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఇసుజు మోటార్స్ ఆధ్వర్యంలో లైఫ్‌స్టైల్ మోడల్ కారు విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇసుజు మోటార్స్ ఇండియా ఆధ్వర్యంలో సరికొత్తగా లైఫ్‌స్టైల్ పికప్ మోడల్‌ను విడుదల చేసినట్లు సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి కె.ఎం. శ్రీనాథ్ తెలిపారు. నగరంలోని ఇసుజు డీలర్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వివరాలను తెలియచేశారు. మొదటిసారిగా ఇసుజు మోటార్స్ వ్యక్తిగత ప్యాసింజర్ పికప్‌లను పరిచయం చేసిందని తెలిపారు. రోజు రోజుకూ వస్తున్న మార్పులకు అనుగుణంగా వినియోగదారుల అభిరుచులను పరిగణలోకి తీసుకుని అత్యాధునిక టెక్నాలజీతో మార్పులు చేసి కారును అత్యున్నతంగా తీర్చిదిద్ది మార్కెట్లోకి తీసుకువచ్చారని తెలిపారు. ముదురు బూడిద రంగులో స్టైలింగ్, ఫినిషింగ్ కలిగి ఉంటుందన్నారు. సూక్ష్మమైన విజువల్ డైనమిజమ్‌ని, వైవిధ్యమైన రోడ్ ఉనికిని కలిగి ఉండటం చేత ఈవాహనాలు దూకుడుగా కనిపిస్తాయన్నారు. ముఖ్యంగా యువత కోసం తీర్చిదిద్దారని, వాహనం వివరాలకు ఇసుజు డీలర్‌షిప్ వద్ద సంప్రదించవచ్చని తెలిపారు.

6న జీ ఛానల్‌లో ప్రత్యేక కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రేక్షకులకు వినోదం, విజ్ఞానంతో పాటు చక్కటి కార్యక్రమాలను అందించే జీ తెలుగు ఛానల్‌లో ఈనెల 6వ తేదీ నుండి సరికొత్త కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు ఛానల్ రీజనల్ ప్రతినిధి వినోద్.కె. తెలిపారు. నగరంలోని ఛానల్ కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ మే 6వ తేదీ నుండి ప్రతిరోజూ మద్యాహ్నం 2.30 గంటలకు జానకి రామయ్య గారి మనమరాలు పేరుతో ప్రత్యేక కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. వీటితో పాటు వివిధ వినోద భరితమైన కార్యక్రమాలను అందిస్తుందని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.